

# నవభూమి
# హైదరాబాద్

23 మార్చి ,2025 ఆదివారం|పేజిలు:7

www.epaper.navabhoomi.in

# కౌశిక్‌పై సీతక్క గుస్సా



- తమ్ముడూ నీ లైఫ్ స్టైల్ వేరు..నా లైఫ్ స్టైల్ వేరు..
- పాడి కౌషిక్ రెడ్డిపై మంత్రి సీతక్క సెటైర్లు
- నేను తిరిగినట్లు ములుగు నియోజకవర్గంలో తిరుగుతావా.. ప్రజలకు అందుబాటులో ఉన్నదెవరు

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** అసెంబ్లీ వేదికగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌషిక్ రెడ్డిపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. 'తమ్ముడూ నీ లైఫ్ స్టైల్ వేరు..నా లైఫ్ స్టైల్ వేరు' అని సీతక్క చెప్పారు. ములుగు నియోజకవర్గంలో తాను తిరిగినట్లు నువ్వు తిరగలేవు అని చెప్పారు. ప్రజలకు ఎవరు ఎక్కువ అందుబాటులో ఉంటారో తేల్చుకుందామని సవాల్ విసిరారు. సన్నవడ్లకు బోనస్ ఇవ్వడం లేదన్న కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క ఖండించారు.

**వరి వేస్తే ఉరి అనలేదా..**

హైదరాబాద్‌లో తిరిగే వాళ్లకు రైతులకు బోనస్ వస్తుందో లేదో తెలుస్తుందా అని ప్రశ్నించారు. రైతులతో సంబంధం లేకుండా హైదరాబాద్‌లో బీఆర్ఎస్ నేతలు తిరుగుతున్నట్లు ఉందని విమర్శించారు. బోనస్ ఇస్తామని చెప్పి రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం బోగస్ చేసిందని ఆరోపించారు. వరి వేస్తే ఉరి అన్నది మాజీ సీఎం కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం సన్నవడ్లకు రూ.1200 కోట్లు బోనస్ ఇచ్చిందని గుర్తుచేశారు. ఇంకా ఎవరికన్నా రాకపోతే అవి కూడా ఇస్తామని స్పష్టం చేశారు. రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నామని ప్రకటించారు. భూమి లేని వాళ్లకే కూలీ భరోసా ఇస్తున్నామని చెప్పారు. కొంత భూమి ఉన్న కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలనే అంశం పరిశీలనలో ఉందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

**నేను ఉండేది అక్కడే..**

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు తమ ఇంటికి రావాలని మంత్రి సీతక్క ఆహ్వానం పలికారు. ప్రభుత్వం వసతి కల్పించిన క్వార్టర్స్‌లోనే తాను నివసిస్తున్నానని స్పష్టం చేశారు. వైఎస్ భవనంలో ఉండటం తాను అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అది వైఎస్ హయాంలో నిర్మించిన భవనమేనని చెప్పారు. ఆ భవనంలోనే తాను ఉంటున్నానని అన్నారు. బీఆర్ఎస్ నేతల్లాగా ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన కోటల్లో తాను నివసించడం లేదని తేల్చి చెప్పారు. తమ ఇంటికి వస్తే అన్ని విషయాలు తెలుస్తాయని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అందరిని భోజనానికి ఆహ్వానిస్తున్నానని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడూ ఆహ్వానించలేదని చెప్పారు. నాది నిరాడంబర జీవితమని ఉద్ఘాటించారు. తన కుమారుడు కూడా హన్మకొండలోనే ఉంటారని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

**యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : మంత్రి సీతక్క**

యువత తమ ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. సైదాబాద్ జైలు గార్డెన్ ఆవరణలోని తెలంగాణ జువైనల్ వెల్ఫేర్ కరెక్షనల్ సర్వీసెస్ వెల్ఫేర్ ఆఫ్ స్ట్రీట్ చిల్డ్రన్స్ డిపార్ట్‌మెంట్ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయం పైఅంతస్తులో తెలంగాణ డిపార్ట్‌మెంట్ ఫర్ ఉమెన్ చిల్డ్రన్ డిజేబుల్ అండ్ సీనియర్ సిటిజన్స్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అవసరాల బాలలకు తెలంగాణ డ్రగ్ డి అడిక్షన్ సెంటర్‌ను శనివారం ఆమె ముఖ్య అతిథి హాజరై ప్రారంభించారు.దీఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో మొదటి సరిగా జువైనల్‌లో డి అడిక్షన్ సెంటర్ ప్రారంభించామని తెలిపారు

# కేసీఆర్ రాజకీయాల నుంచి తప్పుకో



- బీఆర్ఎస్ నేతలకు ధరణితో దోచుకుతినడం తప్పా ఏమి తెలవదు
- మాజీ మంత్రి కేటీఆర్ తండ్రి చాటు కొడుకు..
- మాజీ మంత్రి హరీష్‌రావు మామ చాటు అల్లుడు
- వాళ్లు కనీసం డిప్యూటీ లీడర్లు కూడా కాదన్న మంత్రి
- మంత్రి కోమటిరెడ్డి షాకింగ్ కామెంట్స్

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** బీఆర్ఎస్ నేతలకు ధరణితో దోచుకుతినడం తప్పా ఏమి తెలవదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు. శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో బీఆర్ఎస్ నేతలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ తండ్రి చాటు కొడుకు.. మాజీ మంత్రి హరీష్‌రావు మామ చాటు అల్లుడని ఎద్దేవా చేశారు. వాళ్లు కనీసం డిప్యూటీ లీడర్లు కూడా కాదని విమర్శించారు. వాళ్లతో తాము ఏం మాట్లాడతామని దెప్పిపొడిచారు. మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అప్పుడు డమ్మీ మంత్రిగా ఉండే వారని విమర్శించారు. ఆయనను కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కనీసం గుర్తు కూడా పట్టారని అన్నారు. ప్రశాంత్ రెడ్డి మెంటల్ పట్టినట్లుగా మాట్లాడుతున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు.

ఉప్పల్, నారపల్లి ఫ్లై ఓవర్ పనులు గడ్కరీతో మాట్లాడి తాను చేపిస్తున్నానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ నేతలకు అబద్దాలతో బతకడం బాగా అలవాటైందని ఎద్దేవా చేశారు. త్వరలో ఉస్మానియా హాస్పిటల్‌కు టెండర్లు పిలుస్తామని ప్రకటించారు. బీఆర్ఎస్ నేతలకు మెంటల్.. మైండ్ పనిచేయడం లేదని విమర్శలు చేశారు. బీఆర్ఎస్ నేతలను ఎర్రగడ్డ హాస్పిటల్‌కు పంపించాలని ఎద్దేవా చేశారు. పదేళ్లలో మాజీ సీఎం కేసీఆర్ చెప్పిన అబద్ధాలకు అసలు శిక్షలే సరిపోవని చెప్పారు. కేసీఆర్ పదిలక్షల అబద్ధాలు ఆడారని విమర్శించారు. కేసీఆర్ మీద సభా హక్కుల ఉల్లంఘన నోటీస్ ఇవ్వాలని అన్నారు. దళితుడిని సీఎం చేయకపోతే తల తీసుకుంటానని ఆయన అన్నారని గుర్తుచేశారు. కేసీఆర్‌ను తలతీసి ఇవ్వమని అడగాలని అన్నారు. లేదంటే రాజకీయాల నుంచి తప్పుకోమని చెప్పాలన్నారు. బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీలో అర్థంలేని ప్రశ్నలు వేస్తున్నారని విమర్శించారు. సభలో హరీష్‌రావు వేసిన ప్రశ్నే తప్పు అని చెప్పారు. ఏడేళ్ల నుంచి నారపల్లి బ్రిడ్జ్ కట్టలేక పోయిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు తనపై మాట్లాడటం విడ్డూరంగా ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శలు చేశారు.

# అర కిలో బంగారం ఎత్తుకెళ్లిన కేటుగాడు

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఘరానా మోసం వెలుగు చూసింది. ఇద్దరు వ్యాపారుల దృష్టి మరల్చిన కేటుగాడు ఏకంగా అర కిలో బంగారం(500  18 వేల అమెరికన్ (యూఎస్) డాలర్లు ఎత్తుకెళ్లాడు. బాధితులిద్దరూ లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించగా.. ఘటనపై కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

హైదరాబాద్ నార్సింగి ప్రాంతానికి చెందిన చంద్రశేఖర్ ఆన్ లైన్‌లో గోల్డ్ బిజినెస్ వ్యాపారం చేస్తుంటారు. నల్లగండ్లకు చెందిన రఫీ మనీ ఎక్స్ఛేంజ్ వ్యాపారం చేస్తుంటారు. అయితే వారిద్దరికీ స్టీఫెన్ అనే పేరుతో ఓ వ్యక్తి శుక్రవారం ఫోన్ చేశాడు. బంగారం, అమెరికన్ డాలర్లు కొంటానని చెప్పాడు. గచ్చిబౌలి సెంట్రో మాల్‌లో కలుద్దామని వారిని అక్కడికి రప్పించాడు. బాధితులను మాల్ లోపల ఓ రూమ్‌కి తీసుకెళ్లాడు కేటుగాడు. అనంతరం వారి నుంచి గోల్డ్ బిస్కట్లు, డాలర్లు తీసుకున్నాడు. వారిద్దరినీ అక్కడే ఉండమని, తాను వెళ్లి ఒక్క నిమిషంలో నగదు తెస్తానని చెప్పాడు. స్టీఫెన్ మాటలు నమ్మిన బాధితులిద్దరూ అక్కడే కూర్చుండిపోయారు. ఎంతకీ రాకపోవడంతో మాల్ మొత్తం వెతికారు. అయినా స్టీఫెన్



జాడ మాత్రం తెలియలేదు. దీంతో మోసపోయామని గుర్తించిన చంద్రశేఖర్ రఫీ. గచ్చిబౌలి పోలీసులను ఆశ్రయించారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు బాధితులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి స్టీఫెన్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అయితే నిందితుడి వివరాలను పోలీసులు ఆరా తీస్తున్నారు. సీసీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా అతను ఎవరనే విషయాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. స్టీఫెన్ పాత నేరస్థుడా లేదా కొత్తగా మోసాలు మొదలుపెట్టాడా? అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు

# అధ్యక్షుడి రేసులో లేను

- తేల్చిచెప్పేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడి ఎంపిక త్వరలోనే జరుగనుంది. ఈ పదవి కోసం పార్టీలోని ఆశావాహులు ఎదురుచూస్తున్న పరిస్థితి. ఆ పదవి తమకే రావాలని పలువురు సీనియర్ నేతలు కోరుకుంటున్నారు. ఇదిలా ఉండగా... తెలంగాణ రాష్ట్ర నూతన బీజేపీ అధ్యక్షుడిగా బండి సంజయ్ అంటూ గత కొద్దిరోజులుగా ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ క్రమంలో బీజేపీ అధ్యక్షుడి పదవిపై వస్తున్న వార్తలకు కేంద్రమంత్రి పుల్‌స్టాప్ పెట్టేశారు. 'నేను రాష్ట్ర అధ్యక్ష రేసులో లేను, నాకే రావాలని కోరుకోవడం లేదు' అని తేల్చి చెప్పేశారు. అలాగే సోషల్ మీడియా, మీడియాలో వచ్చే పేర్లపై, ప్రచారం చేసుకునే నేతలపై అధిష్టానం సీరియస్‌గా ఉందని కేంద్రమంత్రి వెల్లడించారు.

బండి సంజయ్ ఇంకా మాట్లాడుతూ.. డీలిమిటేషన్‌పై చెన్నైలో తమిళనాడు సీఎం స్టాలిన్ అధ్యక్షతన జరుగుతున్న దక్షిణాది రాష్ట్రాల సమావేశంపై స్పందించారు. స్టాలిన్ మీటింగ్‌లో ఉన్నది అందరూ దొంగలే అంటూ కామెంట్స్ చేశారు. లిక్కర్ స్కామ్, ల్యాండ్ స్కామ్ ముఠాలు మీటింగ్ పెట్టుకున్నాయని దుయ్యబట్టారు. మీటింగ్‌లో పాల్గొన్న పార్టీలకు అవినీతి చరిత్ర ఉందన్నారు. కేసీఆర్ కుటుంబానికి నోటీస్ ఎందుకు ఇవ్వవు రేవంత్ అని ప్రశ్నించారు. డీలిమిటేషన్ ప్రక్రియ ప్రారంభమే కాలేదని తెలిపారు. తమిళనాడులో డీఎంకే వెయ్యి కోట్ల లిక్కర్ స్కామ్ చేసిందని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో రైతులకు పంట నష్ట పరిహారం ఇవ్వలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ఏర్పడి 15 నెలలు అయినా రైతులను పట్టించుకోవడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

మరోవైపు రాజాసింగ్ కూడా తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడికి సంబంధించి సంచలన వ్యాఖ్యలు చేశారు. అసలు నూతన అధ్యక్షుడిని ఎవరు నియమిస్తారని ప్రశ్నించారు. స్టేట్ కమిటీ నియమిస్తే మాత్రం ఆ అధ్యక్షుడు రబ్బరు స్టాంప్ అంటూ కామెంట్స్ చేశారు. గతంలో ఉన్న అధ్యక్షులు తమ గ్రూప్‌లను ఏర్పాటు చేసుకోవడం వల్లే తెలంగాణలో పార్టీకి నష్టం కలిగిందన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలను హ్యాండ్ ఫ్రీగా వదిలేస్తే తెలంగాణలో బీజేపీ రావడం ఖాయమని ఎమ్మెల్యే రాజాసింగ్ స్పష్టం చేశారు.

# పాలీమాటెక్ ఎలక్ట్రానిక్స్ భవిష్యత్ తరం

# సాఫైర్ 6జి ఆవిష్కరణ

**ఖైరతాబాద్ మార్చి22 (నవభూమి ప్రతినిధి)**–పాలీమాటెక్ ఎలక్ట్రానిక్స్ భవిష్యత్ తరం సాఫైర్ 6జి ఆవిష్కరణలు ప్రారంభించిందిపాలీమాటెక్ ఎలక్ట్రానిక్స్ ప్రవేశపెట్టిన వినూత్నమైన సాఫైర్ ఇంగాట్లు, వాఫర్లు, 6జి టెలికాం డై దేశీయ ఉత్పత్తిని పెంచి, గ్లోబల్ పోటీ సామర్థ్యాన్ని బలోపేతం చేయనున్నాయిబి దేశీయ మొట్టమొదటి ఆప్టో–సెమీ కండక్టర్ కంపెనీ అయిన పాలీమాటెక్ ఎలక్ట్రానిక్స్ ఐఎస్‌పిఈసీ 2025 వేదికగా తన తాజా సెమీ కండక్టర్ ఆవిష్కరణలను ప్రకటించింది. లిగౌరవనీయ గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ భూపేంద్ర రజనీకాంత్ పటేల్, పొలిమేటెక్ ఎలక్ట్రానిక్స్ సీఈఓ మేనేజింగ్ డైరెక్టర్ ఈశ్వర రావు నందమ్, మరియు ఈసీఎం గ్రీన్‌టెక్ జనరల్ మేనేజర్ అనిస్ జౌయినిలి గారితో కలిసి అధికారికంగా ఉత్పత్తిని ఆవిష్కరించారు. పాలీమాటెక్ ఈ సందర్భంగా సాఫైర్ ఇంగాట్, సాఫైర్ వాఫర్, 6జి టెలికాం డై అనే విప్లవాత్మక సెమీ కండక్టర్ ఉత్పత్తులను ప్రవేశపెట్టింది. సాఫైర్ ఇంగాట్లు, వాఫర్లు సెమీ కండక్టర్ పరిశ్రమలో కీలకమైనవి, వాటి అసాధారణ మెకానికల్ బలము, థర్మల్ కండక్టివిటీ, ఎలక్ట్రికల్ ఇన్సులేషన్, ఆప్టికల్ పారదర్శకతకు ప్రసిద్ధం. ఇవి గెలియం నైట్రైడ్ . జి ఎ ఎన్) ఆధారిత ఎల్‌ఈడీ లలో, శక్తి పరికరాలు, లేజర్ డయోడ్లలో, అధిక డైఎలెక్ట్రిక్ స్ట్రెంత్ అవసరమైన మొబైల్ ఫోన్ ఆర్‌ఎఫ్ పరికరాలలో,అలాగే అధిక ఫ్రీక్వెన్సీ మైక్రోవేవ్సాంకేతికత లో ఉపయోగించ బడతాయి. అంతే కాకుండా, అత్యంత ప్రతికూల వాతావరణాల్లో పనిచేయగలిగే సామర్థ్యం ఉన్నందున మిలిటరీ స్పేస్ అప్లికేషన్లకు ఇవి అత్యంత అనువైనవి. 6జి టెలికాండై అత్యాధునిక హై–ఫ్రీక్వెన్సీ కమ్యూనికేషన్ కోసం రూపొందించబడింది. ఇది అల్ట్రా–ఫాస్ట్ డేటా ట్రాన్స్‌ఫర్, ఆధారిత నెట్‌వర్క్‌లు, విస్తృత ఐఒటీ కనెక్టివిటీకి సహాయ పడుతుంది. మిల్లీమీటర్–వేవ్ ( ఎం ఎం వేవ్టె రాహెర్ట్జ (. టి హెచ్ జడ్ ) స్పెక్ట్రమ్‌లలో అత్యాధునిక యాంటెనా వ్యవస్థలు, అధిక వేగ మోడ్యులేషన్, మరియు తక్కువ విద్యుత్ వినియోగ సామర్థ్యాన్ని అందిస్తుంది, తద్వారా తదుపరి తరం టెలికాం మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తుంది. ఈ పురోగమనం గురించి లిపాలీమాటెక్ ఎలక్ట్రానిక్స్ సీఈఓ ఎండీ ఈశ్వర రావు నందంలి మాట్లాడుతూ, “2032 నాటికి గ్లోబల్ సెమీ కండక్టర్ మార్కెట్ 1 ట్రిలియన్ డాలర్ ను దాటి 100 బిలియన్ డాలర్లను భారతదేశం మాత్రమే అందించగలదు. ఈ పరిణామంలో పాలీమాటెక్ కీలక పాత్ర పోషిస్తోంది. మా తాజా సాఫైర్ ఇంగాట్లు, వాఫర్లు, 6జి టెలికాం డై ఆవిష్కరణతో భారతదేశాన్ని సెమీ కండక్టర్ ప్రపంచంలో మరింత ముందుకు తీసుకెళ్తున్నాము. ఈ విప్లవాత్మక మార్గంలో, మా లక్ష్యం ఆవిష్కరణ, భాగస్వామ్యం, ప్రపంచ స్థాయి సెమీ కండక్టర్ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయడం.”అని తెలిపారు. ఈసీఎం గ్రీన్ టెక్ జనరల్ మేనేజర్ అనిస్ జౌయినిలి మాట్లాడుతూ, “పాలీమాటెక్ ప్రవేశపెట్టిన ఈ సాఫైర్ ఇంగాట్లు, వాఫర్లు, 6జి టెలికాం డై భారతదేశపు సెమీ కండక్టర్ సామర్థ్యాలను పెంపొందించడానికి ఎంతో కీలకం. ఆధునిక తయారీ ప్యాకేజింగ్ టెక్నాలజీ ద్వారా భారతదేశాన్ని అత్యాధునిక సెమీ కండక్టర్ పరిష్కారాల్లో గ్లోబల్ ప్లేయర్‌గా మార్చేందుకు కృషి చేస్తున్నాం”అని అన్నారు. పాలీమాటెక్ ఇప్పటికే ఈసీఎం ఫ్రాన్స్ తో కలిసి జాయింట్ వెంచర్ ఏర్పాటు చేసి ఇన్గాట్ వాఫర్ తయారీ పై పనిచేస్తోంది. 2024లో భారతదేశ సెమీ కండక్టర్ మార్కెట్ 6.67 బిలియన్ డాలర్లుగా ఉండగా, 2032 నాటికి 14.09 బిలియన్ డాలర్లకు పెరగనుంది ఈ పెరుగుదల దృష్ట్యా దేశీయ ఉత్పత్తి అవసరం మరింత ఎక్కువగా ఉంది. ఆర్ డి, ఇన్నోవేషన్, వ్యూహాత్మక భాగస్వామ్యాల ద్వారా పాలీమాటెక్, భారతదేశాన్ని సెమీ కండక్టర్ ఉత్పత్తిలో ప్రపంచ నాయకుడిగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉంది

## మల్కాజిగిరి నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి**





**కంటోన్మెంట్ ,నవభూమి ప్రతినిధి, మార్చి 22 :** మల్కాజ్గిరి నియోజకవర్గ పరిధిలోని అల్వాల్, మల్కాజ్గిరి ప్రాంత పెండింగులో ఉన్న అభివృద్ధి పనుల పై ప్రతి ఒక్కరు కృషి చేయాలని మల్కాజ్గిరి శాసనసభ్యులు మరి రాజశేఖర్ రెడ్డి చెప్పారు .శనివారం బోయిన్పల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో అల్వాల్ మల్కాజ్గిరి కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు కార్యకర్తలతో సమీక్ష సమావేశంలో ముఖమైన అంశాలను చర్చించారు. విద్యుత్ కనెక్షన్లను సింగిల్ ఫేస్ నుండి త్రీ ఫేస్ కు మార్చడం అవసరమైన చోట ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయుటకు కృషి చేయాలని .ముందుగా ఎక్కడెక్కడ అవసరం ఉందో సర్వే చేసి దానిద్వారా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రాజశేఖర్ రెడ్డి నాయకులతో చెప్పారు. వీటితోపాటు రాబోయే వర్షాకాలం అత్యవసరమైన ప్రాంతాల్లో బాక్స్ డ్రైన్ నిర్మించుటకు కూడా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చెప్పారు. ప్రధానంగా ఈ వేసవి కాలంలో మంచినీటి సరఫరాలో జాప్యం లేకుండా సరఫరా చేసే విధంగా ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షించి నీటి కొడత రాకుండా చూడాలని కోరారు. కాలనీలో బస్తీలు ప్రధాన రహదారుల్లో , కొత్త రోడ్లు, డ్రైనేజీల అవసరాన్ని గుర్తించి ప్రతిపాధించాలని నాయకులకు సూచించాను.

## వేద పాఠశాల సందర్శించిన ఎంపీ ఈటల రాజేందర్





**అల్వాల్ , నవభూమి ప్రతినిధి, మార్చి 22 :** జొన్న బండ గ్రీన్ ల్యాండ్ ఎన్క్లేవ్ లో నీ వేద పాఠశాలను సందర్శించిన ఈటల రాజేందర్ శనివారం మచ్చ బొల్లారం డివిజన్ పర్యటనలో భాగంగా ఆయన ముందుగా మచ్చ బొల్లారం హిందూ స్మశాన వాటిక డంపింగ్ యార్డ్ , మరియు ఎం.హెచ్.ఆర్ కాలనీ లలో పర్యటించిన తర్వాత జొన్న బండిలో నిర్వహిస్తున్న వేద పాఠశాల సందర్శించార వేద పాఠశాల నిర్వహణ తీరు వసతులు అడిగి తెలుసుకున్నారు కార్యక్రమంలో నిర్వాహకులు రాఘవ శర్మ విద్యార్థులు పాల్గొన్నారు

# మచ్చు బొల్లారం చెత్త డంపింగ్ యార్డ్

# సమస్య పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటాం

■ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్







**అల్వాల్, నవభూమి ప్రతినిధి , మార్చ్ 22:** మచ్చ బొల్లారం స్మశాన వాటికలో ఉన్న చెత్త డంపింగ్ యార్డ్ తరలించే విషయంలో అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మల్కాజ్గిరి పార్లమెంట్ శాసనసభ్యులు ఈటల రాజేందర్ చెప్పారు . గత వారం రోజులుగా స్థానిక 30 కాలనీవాసులు చెత్త డంపింగ్ యార్డ్ ను తరలించాలని స్థానిక శాసనసభ్యులతో కలిసి చేస్తున్న ధర్నాను ఆయన గమనించారు. ఈ సందర్భంగా శనివారం ఆయన సంఘటన స్థలాన్ని పరిశీలించారు . ముందుగా కాలనీవాసులతో చర్చించి అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెత్త డంపింగ్ యార్డ్ తరలించే విషయంలో సాధ్యా అ సాధ్యాలు అధికారులతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని అని చెప్పారు . గత వారం పది రోజులుగా అల్వాల్ ప్రాంతంలో చెత్త డంపింగ్ తరలింపు అంశం వివాదం మరియు చర్చిని అంశంగా మారింది. కాలనీవాసులు కాపాడుకుందాం కాపాడుకుందాం హిందూ స్మశాన వాటికను కాపాడుకుందాం అంటూ ఏడు రోజులుగా కొనసాగిస్తున్న 30 కాలనీల జేఏసీ వాసుల నిరసన కార్యక్రమామా లు చేపడుతున్నారు. స్థానిక నాయకుల కాలనీవాసుల అభ్యర్థన మేరకు మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యుడు ఈటెల రాజేందర్ కాలనీవాసులతో డంపింగ్ యార్డ్ స్థితిగతులను తెలుసుకున్నారు. అక్కడనే ఉన్న డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డితో వారి అభిప్రాయాలను కూడా తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ పై అధికారులతో చర్చించి కాలనీ వాసులకు అండగా ఉంటానని తెలియపరిచారు. కాలనీల జేఏసీ నాయకులు ఉదయ ప్రకాష్ సుధాకర్ పడాల అమరేందర్ రెడ్డి వీరేందర్ రావు రాజశేఖరరెడ్డి దయానంద సాగర్ శ్రీనివాస్ చంద్ ప్రవీణ్ కుమార్ కరుణశ్రీ అనురాధ, జె ఎస్ నాయకులు పట్లోళ్ల సురేందర్ రెడ్డి , పెద్ద ఎత్తున కాలనీవాసులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు

**కొనసాగుతున్న నిరాహార దీక్ష–** మచ్చ బొల్లారం ప్రజలు చేపట్టిన నిరాహార దీక్ష శనివారం కు ఏడో రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు సంఘీభావంగా వచ్చిన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కి పలు కాలనీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు . దీని పూర్వ పరాలు మాట్లాడాలంటే ఒక మహానుభావుడు స్వర్గీయ సామల వెంకట్ రెడ్డి గారు హిందూ స్మశానం కోసం 15 ఎకరాలు మరియు ముస్లిం సోదరుల సోదరులకు కబరిస్తాను 5 ఎకరాలు ఇవ్వడం జరిగింది. కానీ ఈరోజు అక్రమంగా హిందూ స్మశాన వాటికను డంపింగ్ యార్డ్ గా, అదేవిధంగా అక్రమ నిర్మాణం చేపట్టడం జరుగుతుంది. దీనిపై జేఏసీ ఆధ్వర్యంలో అల్వాల్ తహసీల్దార్ అశోక్ కుమార్‌ను కలవడం, ఎమ్మార్వో కేసు పూర్వపురాలు పరిశీలించి తక్షణమే డంప్యాడ్ని అదేవిధంగా అక్రమ నిర్మాణాలని ఆపాలని , ఇది ప్రధానంగా హిందూ స్మశాన వాటికని దానిలో ఎటువంటి ఇతర కార్యక్రమాలు చేపట్టకూడదని ఒక రిపోర్ట్ కూడా డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి కి ఇవ్వడం జరిగింది. కాబట్టి తక్షణమే దీన్ని డంపింగ్ని తీసివేయాలని,అక్రమ నిర్మాణాన్ని ఆపాలని డిమాండ్ చేస్తున్నామని ఒక ప్రకటనలో జేఏసీ సభ్యులు తెలిపారు. ఈ మచ్చ బొల్లారం డివిజన్ నుండి కాకుండా బోయిన్పల్లి కొంపల్లి, అల్వాల్, మరియు కుత్బుల్లాపూర్ తదితర అన్ని ప్రాంతాల నుండి రోజు దాదాపుగా 350 నుండి 400 వెహికల్స్ ఇక్కడ చెత్తను డంపు చేయడం జరుగుతుంది. చెత్త మాత్రమే కాకుండా హొటల్స్ మరియు మెడికల్ వేస్టేజ్ వేయడం జరుగుతోంది. మెడికల్ వేస్టేజ్ వలన ప్రజలు శ్వాసకోశ సమస్యలతో చాలా ఇబ్బందులకు గురవుతున్నారు అని, అదేవిధంగా పూర్వీకుల ఆత్మగౌరవం కాపాడాలని , ప్రధానంగా హిందువుల స్మశాన వాటికను కాపాడాలని కాలనీ సభ్యులు ఎంపీ గారి దృష్టికి తీసుకుపోవడం, దానిపై వారు తక్షణమే స్పందించి డిప్యూటీ కమిషనర్ అల్వాల్ కి తక్షణమే ఈ అక్రమ నిర్మాణాలు ఆపాలని సూచించడం జరిగింది మరియు పై అధికారులతో చర్చించి డంప్ చేయడం గాని అక్రమ నిర్మాణాలను ఆపుతామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ ఆక్షన్ కమిటీ అధ్యక్షులు ఉదయ ప్రకాష్ ,ప్రధాన కార్యదర్శి పడాల సుధాకర్, రాజశేఖర్ రెడ్డి, కవిత పుష్ప, వీరేందర్, దయాసాగర్ రావు శ్రీనివాసరావు, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఎమ్‌హెచ్ఆర్ కాలనీలో డ్రైనేజీ సమస్య పరిష్కరించడానికి కృషి

## మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, మార్చి 22 :** ఎం హెచ్ ఆర్ కాలనీ గ్రీన్ ల్యాండ్ ఎంక్లేవ్ లో గల డ్రైనేజ్ అంతర్గత రోడ్ల సమస్యలను అధికారులతో చర్చించారు. ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పనకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు .కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఈ ఈ ప్రశాంతి జలమండలి డి జి ఎం సాంబయ్య కాలనీవాసులతో పాటు బిజెపి నాయకులు పాల్గొన్నారు

# అల్వాల్ డివిజన్లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలి

## సూపరింటెండెంట్ ఇంజనీర్ చిన్నారెడ్డిని కోరిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, మార్చి 22 :** అల్వాల్ డివిజన్ పరిధిలో గంగపుత్ర కాలనీలో మధ్యంతరంగా నిలిచిపోయిన నిర్మాణంలో నిలిచిపోయిన కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులకు నిధులు కేటాయించాలని జిహెచ్ఎంసి కూకట్పల్లి జోన్ సూపర్డెంట్ ఇంజనీర్ చిన్నారెడ్డిని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి కోరారు . శనివారం ఈ మేరకు ఆమె మెమోరాండం సమర్పించారు. వీటితోపాటు మిగిలిన అభివృద్ధి పనులకు కూడా నిధులు కేటాయించాలని అల్వాల్ చెరువులో డీసీల్టు కూడా శుభ్రం చేయాలని కోరారు

# ఐపీవో కోసం రూ.550 కోట్ల ముసాయిదా పత్రాల దాఖలు చేసిన ఎస్ఎస్ఎఫ్ ప్లాస్టిక్స్

**హైదరాబాద్ 22 మార్చి (నవభూమి):** ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో) ద్వారా రూ. 550 కోట్లు సమీకరించేందుకు ఎస్ఎస్ఎఫ్ ప్లాస్టిక్స్ ఇండియా లిమిటెడ్, క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా పత్రాలు దాఖలు చేసింది. ప్రతిపాదిత ఐపీవో కింద రూ. 300 కోట్లు విలువ చేసే షేర్లను తాజాగా జారీ చేయనుండగా, ప్రమోటర్లు మరియు ప్రమోటర్ గ్రూప్ సంస్థలు రూ. 250 కోట్ల విలువ చేసే షేర్లను ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) మార్గంలో విక్రయించనున్నాయి. ప్రస్తుతం ప్రమోటర్లు, ప్రమోటర్ గ్రూప్ సంస్థలకు కంపెనీలో 100 శాతం వాటాలు ఉన్నాయి. తాజా ఇష్యూ ద్వారా సమీకరించిన నిధులను రుణాల చెల్లింపునకు, ప్లాంటు మరియు మెషినరీ కొనుగోలు వంటి మూలధన వ్యయాల అవసరాలకు, ఇతరత్రా కార్పొరేట్ అవసరాల కోసం కంపెనీ వినియోగించుకోనుంది. బాటిల్స్, కంటైనర్స్, ఇంజినీరింగ్ ప్లాస్టిక్ కాంపోనెంట్లు మొదలైన వాటి డిజైనింగ్ నుంచి డెలివరీ వరకు వివిధ ప్యాకేజింగ్ సొల్యూషన్స్‌ను ఎస్ఎస్ఎఫ్ ప్లాస్టిక్స్ అందిస్తోంది. పర్సనల్ కేర్, హెూమ్ కేర్, ఫుడ్ అండ్ బెవరేజెస్, కన్జూమర్ ఎలక్ట్రానిక్స్, ఫార్మా, ఇంజిన్ ఆయిల్ మరియు లూబ్రికెంట్స్ తదితర పరిశ్రమలకు సేవలు అందిస్తోంది. 2024 సెప్టెంబర్‌తో ముగిసిన ఆరు నెలల వ్యవధిలో ఎస్-ఎస్ఎఫ్ ప్లాస్టిక్స్ రూ. 397.41 కోట్ల ఆదాయంపై రూ. 15.19 కోట్ల లాభం నమోదు చేసింది. ఈ ఇష్యూకి ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ సర్వీసెస్ లిమిటెడ్, నువామా వెల్త్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ సంస్థలు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి

# రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడికి అభినందన సభ

- కఠోర శ్రమకు దక్కిన ప్రతిఫలం: కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి
- చిత్తశుద్ధితో పనిచేస్తే తగిన ఫలితం: రవికుమార్ యాదవ్
- రానున్న గ్రేటర్ ఎన్నికల్లో విజయం: ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 22:** భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడిగా ఇటీవల నియమితులైన వనిపల్లి శ్రీనివాస్ రెడ్డికి శేరిలింగంపల్లిలో అభినందన సభ నిర్వహించారు. నియోజకవర్గ సీనియర్ నాయకులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, అశోక్ కురుమ, కొరదాల నరేష్, రవీందర్ రావు, పోరెడ్డి బుచ్చిరెడ్డి, రాచమల్ల నాగేశ్వర్ గౌడ్, నరేందర్ రెడ్డి, రామరాజు, కేశవులు, వసంత్ యాదవ్, నర్సింగ్ యాదవ్, చారి, కర్చర్ల ఎల్లేష్, గంగల రాధాకృష్ణ యాదవ్, సీతారామరాజు, వినయ, వరలక్ష్మి, పద్మ, డివిజన్ అధ్యక్షుల ఆధ్వర్యంలో పరిచయ వేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎం.రవికుమార్ యాదవ్ సమక్షంలో శనివారం కొండాపూర్ లోని మసీదుబండలో గల పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసారు. ఈ అభినందన సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అంకితభావం, చిత్తశుద్ధితో పనిచేస్తే తప్పకుండా అందరికీ పదవులు లభిస్తాయని అన్నారు. బిజెపి రంగారెడ్డి జిల్లా అర్బన్ నూతన అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర పార్టీకి ధన్యవాదాలు తెలియజేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అందరి సహకారంతో రాష్ట్ర పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ సంస్థాగతంగా పార్టీని అభివృద్ధి చేయడమే నా ఏకైక లక్ష్యమని తెలిపారు. పార్టీ శ్రేణులు ఏకాభిప్రాయంతో పనిచేసి రానున్న ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపుకు మనమంతా కలిసి పని చేయాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలంటే సంస్థాగతంగా పార్టీ మరింత అభివృద్ధి చెందాలని చెప్పారు. రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో అన్ని డివిజన్లలో భారతీయ జనతా పార్టీ గెలుపుకు కృషి చేయాలని, కార్పొరేటర్లుగా పోటీ చేయాలనుకున్న వారు ఇప్పటి నుంచే ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని అన్నారు. గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు లభిస్తుందని, ఆయన కఠోర శ్రమకు దక్కిన ఫలితం అని అన్నారు. ఈ అభినందన సభలో రాష్ట్ర, జిల్లా, మహిళా మోర్చా, యువ మోర్చా, ఎస్సీ మోర్చా, ఎస్టీ మోర్చా, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎట్టకేలకు చిక్కిన ఆటో దొంగలు

- ఆటోను రికవరీ చేసిన పోలీసులు
- గతంలోనూ చైన్ స్నాచింగ్ దొంగతనాల్లోనూ కేసులు





**రాజేంద్రనగర్ నవభూమి ప్రతినిధి మార్చి 22-** ఆటోలో ప్రయాణిస్తూ ఆటో వాళ్ళని కొట్టి అదే ఆటో తో పరారైన ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన సంఘటన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలోని శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసు వివరాలను తెలిపారు. 13.03.2025 నాడు బ్రహ్మ యాదవ్, నివాసం మేడిపల్లి, ఉప్పల్ నుండి అందిన ఫిర్యాదు అతను ఆటో బి ఆర్: టీ జి -11-%%-0320 నడిపించుకుంటూ జీవనం సాగిస్తున్నాడని, తేదీ: 12.03.2025 నాడు 12.03.2025 నాడు రాత్రి రాపి డో రైడ్ లో భాగంగా ముగ్గురు వ్యక్తులను ఉప్పల్ నుండి ఎక్కించి రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని రాయన్నగూడ వైపు రాగా అదే రోజు రాత్రి పది గంటల సమయం లో అట్టి ఆటోలోని వ్యక్తులు టాయిలేట్ వస్తుంది అని చెప్పి ఆటొని ఆపి, ఫిర్యాది కొట్టి బెదిరించి అతని ఆటొ బి ఆర్ నెం టీ జి - 11--0320 ని తీసుకొని అక్కడినుండి పారిపోయారని ఫిర్యాదు అందడంతో కేసు నమోదు చేసి శంషాబాద్ పోలీసులు తేదీ 22.03.2025 నాడు ముగ్గురు నిందితులను 1) మహమ్మద్ రషీద్, నివాసం మహమ్మద్ నగర్, బండ్లగూడ, హైదరాబాద్, 2) షేక్ హసనుద్దీన్, నివాసం: షాహిన్ నగర్, బాలాపూర్, రంగా రెడ్డి జిల్లా,3) మహమ్మద్ ఆరిఫ్, నివాసం: షాహిన్ నగర్, బాలాపూర్, రంగా రెడ్డి జిల్లా లను అదుపులోకి తీసుకొని వారిని విచారించి వారి వద్ద నుండి దొంగలించిన ఆటొ బి ఆర్ టీ జి -11-టీ 0320 ని రికవరీ చేసి, నిందితులను రిమాండ్ నిమిత్తం కోర్టులో పంపడం జరిగిందన్నారు. పైన తెలిపిన ముగ్గురు నిందితులు గతంలో దొంగతనం, స్నాచింగ్ కేసులలో జైలుకి వెళ్ళివచ్చారని అయిన వారి ప్రవర్తన మార్చుకోకుండా మళ్ళీ పైన దొంగతనానికి పాల్పడుతున్నారని పోలీసులు తెలిపారు

# తెరాస తెలంగాణ సమాజానికి పట్టిన చీడ

- కూకట్‌పల్లి కాంగ్రెస్ యువ నాయకులు గాడే శివ చౌదరి



**కూకట్‌పల్లి, మార్చి 22, (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ సమాజానికి పట్టిన చీడ తెరాస అని కూకట్ పల్లి కాంగ్రెస్ యువ నాయకులూ గాడే శివ చౌదరి అన్నారు. మిడియా కు ఇచ్చిన ఓ ప్రకటన లో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఊక దంపుడు ప్రచారాల వల్ల ఎవరికి న్యాయం జరగదన్నారు. అర్హులైన అందరికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు వస్తాయి అన్నారు. బండి రమేష్ ని రాజకీయాల్లో తీసుకువచ్చింది ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అని ప్రచారాలు చేసుకుంటూ పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. మీ నాయకులు చెప్పినా ఉత్తుత్తి మాటలు విని, గాలిలో కాలేశ్వరం ప్రాజెక్టు లాంటివి కట్టుకోకండి అవి కూలిపోగలవన్నారు. వాస్తవాలు తెలుసుకోవడానికి ప్రయత్నం చేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో బండి రమేష్ ని మీరు, మీ నాయకులు 100 ప్రదక్షిణలు చేసినా ఓడించలేరని గుర్తు పెట్టుకోవాలన్నారు. ఆయన గెలుపు నల్లేరుపై నడకే అని అన్నారు. బండి రమేష్ ని విమర్శించే స్థాయి బీఆర్ఎస్ పార్టీలో ఎవరికీ లేదన్నారు. ఎస్సీ లకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం నమ్మించి మోసం చేసిందన్నారు. దళిత ముఖ్యమంత్రి, మూడు ఎకరాల భూమి, రేషన్ కార్డులు, ఇండ్లు, దళిత బంధు వంటి అంశాలపై బి ఆర్ ఎస్ ఎంత వరకు న్యాయం చేసిందో నువ్వే తెలియజేస్తే మంచిదని హేళన చేశారు.

# కొంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.10 కోట్ల నిధులు మంజూరు చెయ్యాలని మంత్రికి వినతిపత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ - మార్చి 22:(నవభూమి ప్రతినిధి)** కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో చాలా కాలనీలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీస్,సిసి రోడ్ల సమస్యలతో సతమతమౌతు సందర్భంలో కొంపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్దృష్టికితీసుకువచ్చారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబుని మర్యాదపూర్వకంగా కలిసి కొంపల్లి మున్సిపాలిటీలో పియంఆర్ ఎంక్లేవ్ నుండి పామ్ మీడోస్ వరకు శాంతినగర్ కాలనీ వయ ఆపర్ణ పామ్ గ్రోవ్ సెప్టిక్ ట్యాంక్ వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మైకసా స్టేర్లింగ్ రోడ్ నుండి అవని గార్డెన్స్ రోడ్ వరకు నోములస్ నిర్వన నుండి ఆపర్ణ పామ్ డ్రైనేజీ లైన్, జయాభేరి కాలనీలో ఓల్డ్ గోడౌన్ రోడ్ నుండి సెంట్రల్ పార్క్ వరకు డ్రైనేజీ లైన్ సిసి రోడ్లు, ఊరచెరువు సుందరికరణ అభివృద్ధి పనుల కోసం 10 కోట్ల రూపాయల నిధులు వెంటనే మంజూరు చెయ్యాలని కోరారు. అతిత్వరగా మంత్రి స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశించారు.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ సంతోషం వ్యక్తం చేస్తూ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్ గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు

# వర్షానికి ఇండ్లలోకి చేరిన నీరు.. ఆందోళనలో కాలనీవాసులు

## కాలనీలో పర్యటించి కాలనీ వాసుల సమస్యలను అడిగి తెలుసుకున్న బిజెపి నాయకులు భారత్ సింహా రెడ్డి





**కుత్బుల్లాపూర్ - మార్చి 22:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి భాగ్యలక్ష్మి నగర్ఓల్డ్ పోస్ట్ ఆఫీస్గ.ల్లీ లో నిన్న రాత్రి కురిసిన వర్షానికి వర్షపు నీరు ఇళ్లల్లోకి చేరాయని కాలనీ వాసులు తెలియజేయడంతో జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి కాలనీ లో పర్యటించి కాలనీ లో ఉన్న డ్రైనేజీ సమస్యల వివరాలను అడిగి తెలుసుకొని సమస్యను వెంటనే పరిష్కరించాలని జిహెచ్ఎంసి అధికారులను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో గౌరిగే కృష్ణ,నార్లకంటి దుర్గయ్య,కూన శమంతా,సురేష్,నరేష్, కిరణ్,విజయ్,అజయ్,చంటి,సుగుణ,చిత్ర తదితరులు పాల్గొన్నారు

# కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తున్నాం

- పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ





**కూకట్‌పల్లి, మార్చి 22, (నవభూమి ప్రతినిధి ) :** కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ, కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తున్నామని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మొగులమ్మ బస్తి కాలనీలో రూ.35.00 లక్షల అంచనా వ్యయం తో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జలమండలి అధికారులతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామన్నారు. మొగులమ్మ బస్తి కాలనీ లో శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. అత్యవసరం ఉన్న చోట, నిత్యం పొంగుతున్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామన్నారు. సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీలు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని అన్నారు. ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డీజీఎం నాగప్రియ, మేనేజర్ ఝాన్సీ, నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులు ఖండించండి: సీపీఐ

- మేడ్చల్ జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి ఉమా మహేష్






**కుత్బుల్లాపూర్ - మార్చి 22:(నవభూమి ప్రతినిధి)** ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నేడు తలపెట్టినటువంటి ఇంద్ర పార్క్ ధర్నాను జయప్రదం చేయడానికి ఏటియుసి నాయకత్వం వెళుతున్నారని ముందస్తు సమాచారంతో నేడు ఉదయాన్నే జగద్గిరిగుట్ట పోలీసులు ఏఐటీయూసీ నాయకులను అరెస్ట్ చేయడం జరిగింది. అరెస్టయిన నాయకులను సిపిఐ నాయకత్వం పరామర్శించి ఈ అరెస్టులను ఖండించడం జరిగిందిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైకోర్టు ఇచ్చినటువంటి కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలపై ఇచ్చిన జీవోను అమలు చేయాలని నేడు ఇంద్ర పార్క్ వద్ద అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. కార్మికులకు కనీస వేతనాలను ఇవ్వకుండా హైకోర్టు ఇచ్చిన తీర్పులను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వాటిని అమలు చేయాలని డిమాండ్ చేస్తే నాయకత్వాన్ని అరెస్టు చేయడం ప్రజా పాలన కాదని, గత ప్రభుత్వం అనుసరించిన విధానాలనే ఈ ప్రభుత్వం అనుసరించడం తగదని కావున కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని, అక్రమ అరెస్టులతో ప్రజల కోరికలను తీర్చలేరని, కావున వెంటనే ప్రజల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా అక్రమంగా రెస్ట్ అయినటువంటి సిపిఐ ఏఐటీయూసీ నాయకులందరినీ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

అరెస్ట్ అయిన వారిలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వి శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షులు హరినాథ్ రావు, కోశాధికారి సాయిలు, సిపిఐ కార్యదర్శి సహదేవరెడ్డి ఉన్నారు.అరెస్ట్ అయిన వారికి సంఘీభావంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు స్వామి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి నరసింహా రెడ్డి, యువజన సంఘం కార్యదర్శి వెంకటేష్, డి హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు రాములు, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, కార్యదర్శి భాస్కరాచారి, సిపిఐ మండల కోశాధికారి సదానంద్, స్థానిక నాయకులు ప్రభాకర్, జంబు, సాగర్, గిరి, సామిల్, ముసలయ్య తదితరులు పాల్గొన్నారు

# సర్వమత సామరస్యానికి తెలంగాణ ప్రతీక

- దోమ మాజీ జడ్పీటీసీ కొప్పుల నాగిరెడ్డి
- బీఆర్ఎస్ నాయకులు షఫీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు



**పరిగి,మార్చి 22 ( నవభూమి)** దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు షఫీ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు దోమ మాజీ జడ్పీటీసీ కొప్పుల నాగిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ నాగిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో మాత విద్వేషాలకు తావులేకుండా హిందూ,ముస్లింలు కలిసిమెలిసి ఉంటున్నారని, తెలంగాణ రాష్ట్రం సర్వమత సామరస్యానికి ప్రతీకగా నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ప్రభుత్వం అన్ని మతాల పండుగలను నిర్వహించే గొప్ప సంస్కృతిని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకొచ్చారని కొనియాడారు. కులమతాలకు అతీతంగా గ్రామాల్లో రంజాన్ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.

## ఉత్తమ ఇన్‌స్పెక్టర్‌గా ప్రశంసా పత్రం అందుకున్న బాచ్‌పల్లి సిఐ ఉపేందర్

**కుత్బుల్లాపూర్ - మార్చి22:(నవభూమి ప్రతినిధి)** సైబరాబాద్ సిపి మహంతి చేతులు మీదిగా ఉత్తమ ఇన్స్పెక్టర్ గాబాచ్ పల్లి సీఐ ఉపేందర్ కు ప్రశంస ప్రతంను అందజేశారు. ఇందుకు శుభాకాంక్షలు తెలిపారు.

## యుట్యూబర్,బిగ్ బాస్ ఫేమ్ శివజ్యోతిపై కేసు నమోదు చేయాలి





**కుత్బుల్లాపూర్ - మార్చి 22: (నవభూమి ప్రతినిధి)** అక్రమ బెట్టింగ్యాప్‌లన ప్రోత్సహించినందుకు యూట్యూబర్ ఇన్‌స్టాగ్రామ్ ఇన్‌ఫ్లుయెన్సర్ బిగ్ బాస్ ఫేమ్ శివజ్యోతిపై వివిధ పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు దాఖలు చేశారు కుత్బుల్లాపూర్ యూత్ కాంగ్రెస్ నాయకులు. కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వివరణాత్మక విచారణ నిర్వహించి ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని యూత్ కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు

## సర్వే నెంబర్ 251లో ప్రభుత్వ భూమిని కాపాడి, రిజిస్ట్రేషన్ కార్యాలయానికి ఇవ్వాలి



**కుత్బుల్లాపూర్ - మార్చి 22:(నవభూమి ప్రతినిధి)** మండలంలో సర్వే నం. 251లో అక్రమ నిర్మాణాల గురించి కుత్బుల్లాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు అందించబడింది. సర్వే నం. 251 ప్రభుత్వ భూమి, ఇటీవలి కాలంలో రెండు గదులు నిర్మించబడినట్లు సమాచారం. ఈ నిర్మాణాలు సర్వే నం. 251లో జరిగాయా లేక 250లోనివి అన్నది స్పష్టత లేకపోవడంతో, సంబంధిత అధికారులకు స్థల సర్వే చేసి, హద్దులు నిర్ణయించి,35 గుంటల ప్రభుత్వ భూమి కుత్బుల్లాపూర్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈ విషయంపై అధికారులు స్పందించి, సర్వే నం. 251లో సమగ్ర సర్వే నిర్వహించి, ప్రభుత్వ భూమిని స్పష్టంగా గుర్తించనున్నట్లు హామీ ఇచ్చారు. కుత్బుల్లాపూర్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ప్రస్తుతం అద్దె భవనంలో పనిచేస్తున్నందున, ప్రభుత్వ భూమిని కార్యాలయం కోసం ఉపయోగించాలని అకుల సతీష్, నల్ల జై శంకర్ గౌడ్, అరుణ్ రావు, చందు ఇతరులు అధికారులకు వినతిపత్రం సమర్పించారు.

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

### ■ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్- మార్చి 22:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన బాధితులకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/- ల సీఎం సహాయనిధి నుండి సిఎంఆర్ఎఫ్ మంజూరు. చేయించినకుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి . బాచుపల్లి , కొంపల్లి మున్సిపాలిటీ, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, 132, 131, 128, 127 డివిజన్ల లోని చెందిన వాసులు వెంకటేష్ గౌడ్ , ఆవుల సత్తి రెడ్డి, అనిరుద్ లాల్, ఆవుల శోభ, శారదా, గోపాల రావు,ఊరడి రాములు, అన్నపూర్ణ, కులకర్ణి ప్రవీణ గార్లకు రూ. 60,000 రుషి రాజ్ కి రూ. 39,000 సిఎం ఆర్ఎఫ్ జూరి పత్రాలను చెక్కులు అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ వీరేందర్ రెడ్డి, బేకు శ్రీనివాస్, కందాడి సుదర్శన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి, ప్రసన్న కుమార్, జెస్సి పాల్, రాజి రెడ్డి, టేకుల ప్రవీణ్ రెడ్డి, వెంకటేష్, గోపాల్ రావు, కాయుమ్ పషా, తిరుపతి, మోహన్ తదితరులు పాల్గొన్నారు

# పైసాబజార్, పిబిమనీ ప్రారంభంతో ఆర్థికాభివృద్ధి బలోపేతం




**హైదరాబాద్, మార్చి 22,: ( నవభూమి ప్రతినిధి)** ఆర్థిక ఖాతాల ఏకీకృత బ్యాంకు ఖాతాలు, మ్యూచువల్ ఫండ్లు, స్టాక్ పోర్ట్‌ఫోలియోలతో సహా అన్ని ఆర్థిక ఖాతాలను ఒకే డాష్‌బోర్డులో చూడగలిగే సౌకర్యం కలదని వ్యక్తిగతమైన, కార్యాచరణలో మార్గదర్శక సూచనలు: బాగా ఆర్థిక నిర్ణయాలు పోర్ట్‌ఫోలియో నిర్వహణ కోసం సులభతరమైన మార్గాలను అందించడంలో దోహదం చేస్తుందని రాధికా బినాని, చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్, పైసాబజార్ అన్నారు టెక్నాలజీ ఆధారిత పెట్టుబడి సలహాలు: ఆధునిక అల్గోరిథమ్స్ డేటా విశ్లేషణ సాయంతో అనుకూలమైన పెట్టుబడి సూచనలను అందిస్తుంది.ఇండియాలో వినియోగదారుల క్రెడిట్ మార్కెట్‌లో ముందున్న పైసాబజార్, పి బి మనీ అనే వ్యక్తిగత ఆర్థిక నిర్వహణ వేదికను ప్రారంభించినట్లు ప్రకటించింది. వినియోగదారులకు ఆర్థికంగా మెరుగుపరచడానికి సమగ్రమైన అవగాహనలు, సలహాలను అందించడమే ఈ ప్లాట్‌ఫారమ్ లక్ష్యమన్నారు పి బి మనీ వినియోగదారులకు సమగ్ర ఆర్థిక అనుభవాన్ని అందించడానికి పైసాబజార్ యొక్క పెద్ద విభిన్న వినియోగదారుల స్థావరంతో మరింత సంబంధాన్ని బలోపేతం చేయడంపై దృష్టి పెట్టిందని, ఇది ఖాతాల సమీకరణ ఫ్రేమ్‌వర్క్ ద్వారా నిర్మించబడింది, ఇతర డేటా సమీకరణలను కలిగి ఉంది. ఇది వినియోగదారులకు బ్యాంకు ఖాతాలు, మ్యూచువల్ ఫండ్ పోర్ట్‌ఫోలియోలు, స్టాక్స్ వంటి మొదలగు ఆర్థిక సమాచారం ఒకే డాష్‌బోర్డులో చూడగలిగే సౌకర్యం అందిస్తుందన్నారు . రాబోయే రోజులలో ఇన్సూరెన్స్ కవరేజ్, జి ఎస్ టి ఫైలింగ్‌ల సమాచారం కూడా దీనిలో చేర్చబడనుంది. ఈ పరిశ్రమలోనే మొదటిసారిగా తీసుకొచ్చిన ఈ ఆవిష్కరణ, వినియోగదారులు తమ ఆదాయం-ఖర్చులను ట్రాక్ చేయడం, పెట్టుబడులను పర్యవేక్షించడం, ఇన్సూరెన్స్ కవరేజ్‌ను అంచనా వేయడం వంటి పనులను సులభతరం చేస్తుంది. దీంతో వారు అర్థవంతమైన ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడానికి వీలవుతుంది. టెక్నాలజీ ఆధారిత విధానంతో నిర్మించబడిన పి బి మనీ, వినియోగదారుల ఆర్థిక అవగాహన సంక్షేమాన్ని పెంపొందించడానికి మృదువైన, సహజ అనుభవాన్ని అందిస్తుంది పైసాబజార్ పి బి మనీ ప్రారంభించింది: ఆర్థిక ఆరోగ్యాన్ని బలోపేతం చేయడానికి సమగ్రమైన అవగాహనలను అందించడమే లక్ష్యం అని అన్నారు. రాధికా బినాని, చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్, పైసాబజార్ అన్నారు. “కన్జూమర్ క్రెడిట్ ప్లాట్‌ఫారమ్‌గా, గత దశాబ్దంలో మేము లక్షలాది మంది వినియోగదారులకు అవగాహన కలిగిన క్రెడిట్ నిర్ణయాలు తీసుకునేందుకు సహాయపడటంతో బలమైన వినియోగదారుల నమ్మకాన్ని సంపాదించామన్నారు

## విలువైన ప్రతి నీటిబొట్టును ఆదా చేసి రేపటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

### ■ శ్రీ ఎస్‌పిఆర్‌ట్రస్ట్ ఫౌండర్ అంటే చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్ - మార్చి 22:(నవభూమి ప్రతినిధి)** ప్రపంచ నీటి దినోత్సవం పురస్కరించుకొని గురువారం గాజులరామారం డివిజన్ చిత్తరమ్మ దేవి నగర్ లో ఎస్పిఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో 10 ఇంకుడు గుంతలకు స్థానికులతో కలిసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సొంటి రెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ నీటిని



పొదుపు చేయకపోవడంతో పెరిగిన జనాభా కు సరిపడ నీరు అందక ఇప్పటికే జనం అల్లాడుతున్నారని తెలిపారు. భవిష్యత్తులో నీటి ఎద్దడి రావద్దు అంటే ప్రతి ఒక్కరూ విధిగా తమ ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి వర్షపు నీటిని భూమిలోకి వెళ్లే విధంగా బాధ్యత తీసుకోవాలన్నారు. ఇప్పటికే కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో జగద్గిరిగుట్ట, సూరారం, గండి మైసమ్మ, నిజాంపేట్ ప్రాంతాలలో 1200 ఫీట్ల మేరా బోర్ వేసిన నీటి జాడలేదని ఆందోళన వ్యక్తం చేశారు. మన పూర్వీకులు ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి వెళ్లేటప్పుడు నీరు కావాలంటే కేవలం రెండు అడుగులు తవ్వి నీటిని ఉపయోగించుకునేదని, మానవుని నిర్లక్ష్యంతో నేడు అదే నీరు పాతాళానికి పడిపోయిందని పేర్క

## మారుతి ఎలైట్ కాలనీలో సీసీ రోడ్లు నిర్మాణానికి కృషి



**కుత్బుల్లాపూర్ – మార్చి 22:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 30 డివిజన్ పరిధిలోని మారుతీ ఎలైట్ కాలనీలో సీసీ రోడ్ నీటి కెనాల్ లేకపోవడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు ఈరోజు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వారి సమ్యసపై సానుకూలంగా స్పందించి పై అధికారులతో మాట్లాడి సమస్యని త్వరగా పరిష్కరిస్తాన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ టేకుల ప్రవీణ్ రెడ్డి, కాలనీ సభ్యులు నరేష్, మురళి, తేజ, మధు, మురళి, కొండయ్య, మధు, శివ కుమార్, వెంకీ , జైయేంద్ర, జ్ఞానేశ్వర్, మహేర్మిషర్ పాల్గొన్నారు

## చెన్నైలో డిలిమిటేషన్ సదస్సుకు హాజరైన మాజీమంత్రి తైలంతో పాటు ఎమ్మెల్సీరాజ్








**హైదరాబాద్ – మార్చి 22:(నవభూమి ప్రతినిధి)** తమినాడు ముఖ్యమంత్రి ఎమ్.కే స్టాలిన్ చెన్నైలో ఏర్పాటు చేసిన ఫెయిర్ ఢిలిమీటేషన్ సదస్సులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ .కేటీఆర్‌తో మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, జగదీష్ రెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్‌తో కలిసి సదస్సులో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు,

## సీతారామచంద్ర ఆలయాన్ని దర్శించుకున్న ఆలయం ధర్మకర్త కొలను శ్రీనివాస్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ – మార్చి 22:(నవభూమి ప్రతినిధి)** ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఎన్ ఎం సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కొలన్ రాజశేఖర్ రెడ్డి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయాన్ని దర్శించు కోవడం జరిగింది

## ముఖ్యమంత్రి సహాయనిధి
# ఆపదలో ఉన్న వారికి అప్పన్న హస్తంలా ఆదుకుంటుంది

■ కూకట్‌పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్



**కూకట్ పల్లి, మార్చి 22, (నవభూమి ప్రతినిధి ) :** ముఖ్యమంత్రి సహాయనిధి ఆపదలో ఉన్న వారికి అప్పన్న హస్తంలా ఆదుకుంటుందని కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి డివిజన్ లో నివాసం ఉంటున్న జీ.రామారావు లివర్ సమస్యతో నిమ్స్ హాస్పిటల్ లో చేరారు. వారి కుమారుడు మిథిల్ కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు కార్యాలయం లో సంప్రదించగా వారికి కూకట్ పల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిది కి దరఖాస్తు చేసుకోగా వారికి రూ. 1,50,000 ల ఎల్ఓసీ మంజూరు అయ్యింది. అట్టి ఎల్ఓసీ లెటర్ ను శనివారం కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు ల చేతుల మీదుగా రామారావు భార్య అంజమ్మ, వారి కుమారుడు మిథిల్ లకు అందజేశారు. ఈ సందర్భంగా అంజమ్మ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ కు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమలో కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్ పాల్గొన్నారు

# నీరు మానవాళికి దేవుడిచ్చిన వరం

- ■ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎన్విరాన్మెంట్ ప్రాజెక్ట్ అధికారి బి నాగేశ్వరరావు
- ■ దిల్సుఖ్ నగర్ లోటస్ ల్యాప్ స్కూల్‌లో నీటి దినోత్సవం
- ■ హాజరైన విద్యావేత్త, పర్యావరణ వేత్త డాక్టర్ కోమటిరెడ్డి
- ■ ఈపీడీసీ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం




**హైదరాబాద్ – దిల్సుఖ్‌నగర్, 22,మార్చి (నవభూమి ప్రతినిధి):** భూమి నీరు ఆకాశం అగ్ని గాలి తదితర పంచ భూతాల వల్లనే మనిషి తోపాటు సమస్త జీవ జాతులు మనుగడ సాగిస్తున్నాయని, ప్రకృతి వనరుల్లో కీలకమైన నీటిని వ్యక్తిగా, సమిష్టిగా సమరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలంగాణ స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పర్యావరణ విభాగం ప్రాజెక్ట్. అధికారి బి. నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్– ఈపీడీసీ శనివారం లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్లో "ప్రపంచ నీటి దినోత్సవం " కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి నాగేశ్వరరావు ముఖ్య అతిధిగా హాజరుకాగా ప్రముఖ విద్యావేత్త, ఈపీడీసీ జాతీయ సలహాదారులు డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి ప్రత్యేక అతిధిగా కార్యక్రమ నిర్వాహక సంస్థ అయిన ఈపీడీసీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్సీ హెచ్ రంగయ్య గౌరవ అతిధిగా విచ్చేయగా కార్యక్రమ నిర్వహణ స్కూల్ ఉప ప్రిన్సిపాల్ మాధవి సాంగ్వి చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వర రావు మాట్లాడుతూ.... నేడు నీరు అనేక రకాలుగా కాలుష్యాలకు గురవుతుందన్నారు. తన అద్భుత శక్తితో మనిషిని వ్యవస్తను పరిశుద్ధం చేసే నీరు మానవ ఉదాసీనత కారణంగా నిరూపయోగంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మితంగా వాడుకొని తరాల అవసరాలకు అందించాల్సిన నీరు సరైన నిర్వహణ లేక సముద్రాల పాలవుతుందన్నారు. మంచు కొండలు కాపాడుకోవాలనే ఈ ఏడాది లక్ష్యం సాకారం కోసం అందరూ పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని పిలుపు నిచ్చారు. పర్యావరణ సమతుల్యత లోపం కారణంగా ఇలాంటి సమస్యలు, విపత్తులు ఎదురావుతాయని, అందుకే బాల్యం నుంచే పిల్లలకు పర్యావరణ పరిరక్షణ లో చేసే భాగస్వామ్యం అద్భుత ఫలితాలు అందివస్తాయన్నారు. గత రెండు దశాబ్దాలుగా లోటస్ ల్యాప్ స్కూల్ యాజమాన్యం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అంతకుముందు డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి తన ప్రసంగంలో. ... మానవ అవసరాల్లో అత్యంత కీలకం నీరే అన్నారు. ప్రభుత్వాలు మొక్కుబడిగా కాకుండా ఒక యజ్ఞంలా నీటి వనరుల బలోపేతానికి ఇంకుడుగుంటలు ప్రతి ఒక్కరు తవ్వేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 2023 లో దుబాయ్ కాప్ 28 సదస్సుకు హాజరైన సందర్భంగా అంతర్జాతీయ సమాజాన్ని పర్యావరణ పరిరక్షణలో భారత్ వైఫల్యాన్ని ఎత్తి చూపడాన్ని గుర్తు చేశారు. 2028 మన దేశం అదే కాప్ 33 సదస్సుకు ఆతిధ్యం ఇస్తోందని, అప్పటికి మనదేశం పర్యావరణ పరిరక్షణ, సమతుల్యతలో అగ్రపదంలో ఉండేలా కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. వేసవి మొదలు కాకముందే నీటి కష్టాలు మొదలయ్యాయని, వీటిని ఒక పాఠంలా తీసుకొని నీటి రక్షణకు నడుం భిగించాలని కోరారు. అన్నం లేకున్నా కొన్ని రోజులు బతకొచ్చుని, కానీ నీరు లేకుండా బతకలేమని, అలాంటి నీరు యంత్రాలతో తయారు చేయలేమని, కేవలం నిర్వహణ తోనే సాధ్యమని పేర్కొన్నారు. నీటి రక్షణ సామాజిక బాధ్యతగా గుర్తించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కాగా కార్యక్రమానికి విద్యార్థులు అద్భుత నీటి దినోత్సవ చిత్రాలు గీసి హాజరుకావడంపై అతిథులు కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు సేవ్ వాటర్, సేవ్ ఎన్విరాన్మెంట్ నినాదాలు మిన్నంటాయి.



## మాజీ గవర్నర్ నర్సింహన్ దంపతులను చైన్నైలోని నివాసంలో కలిసిన బిఆర్ఎస్ వర్క్ ంగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తదితరులు



**హైదరాబాద్ - మార్చి 22:(నవభూమి ప్రతినిధి)** మాజీ గవర్నర్ నరసింహన్ దంపతులను చెన్నైలోని వారి నివాసంలో కలిసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,ఎంపీ వద్దిరాజు రవిచంద్ర,మాజీ మంత్రులు జగదీశ్ రెడ్డి,నిరంజన్ రెడ్డి,ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు,మాజీ ఎంపీ వినోద్ కుమార్యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి విగ్రహాన్ని నరసింహన్ దంపతులకు బహుకరించిన కేటీఆర్ తదితరులు.

## సింగిల్ యాస్ ప్లాస్టిక్ వాడే కిరాణా మటన్,చికెన్ షాపులపై దాడి: జరిమానా విధింపు







**కుత్బుల్లాపూర్ - మార్చి 22:(నవభూమి ప్రతినిధి)** మున్సిపల్ కమీషనర్ ఎన్. వేంకటేశ్వర్ నాయక్ , సింగిల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్ లో బాగంగా కిరాణాషాపులు హెూటల్స్, రెస్టారెంట్లులలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ 120 మైక్రోన్ కంటే తక్కువ ఉన్న ప్లాస్టిక్‌ను వాడవద్దని వివరించినారు, అదేవిధంగా స్పెషల్ టీంలను ఏర్పాటు చేశారు., ముఖ్యంగా సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడే, కిరాణా షాపులు, హెూటల్స్ , చికెన్ మటన్ దుకాణాలపై రైడ్ చేసి సింగల్ యూస్ ప్లాస్టిక్ అమ్మేవారికి పెనాల్టీ విధించడం జరుగుతుంది, ఈరోజు మున్సిపల్ పరిధిలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడే వారికీ పెనాలిటి విధించినారు, అదేవిధంగా ప్లాస్టిక్ బదులు అందరూ జూటు బ్యాగులు చేతి కర్ర సంచులు వాడాలని సూచించినారు, ఈ కార్యక్రమంలో మేనేజర్ బి లక్ష్మయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ కే అంజయ్య, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్, వార్డ్ ఆఫీసర్లు, జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## అఖిల భారత యాదవ సంఘం ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఎన్నిక

**పరిగి,మార్చి 22 ( నవభూమి )** అఖిల భారత యాదవ సంఘం ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దోమ మండలం అధ్యక్షులుగా నరసింహ యాదవ్, అధ్యక్షతన బడెంపల్లిలో యాదవ గ్రామం కమిటీ ఎన్నుకోవడం జరిగింది

## శ్రీరామనవమి ఉత్సవాలకు కొలనుకు ఆహ్వానం



**కుత్బుల్లాపూర్ - మార్చి 22:(నవభూమి ప్రతినిధి)** కౌసల్య కాలనీ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు నిజాంపేట్ కె ఎస్ ఆర్ కార్యాలయం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిఎన్ ఎం సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డినిమర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఏప్రిల్ 6వ తారీకు కౌసల్య కాలనీ లోని జరగనున్న శ్రీరామనవమి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివప్రసాద్, వెంకట్ రెడ్డి, రంజిత్, నవీన్, చైతన్య కమిటీ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది

## పోచమ్మ దేవాలయం భూమి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ రావుల శేషగిరి





**కుత్బుల్లాపూర్ - మార్చి 22:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలో గాజులరామారం లెనిన్ నగర్ గడ్డ లో ఈరోజు శ్రీశ్రీశ్రీ నాగవల్లమ్మ. శ్రీ పోచమ్మ దేవాలయం భూమి పూజ లో పాల్గొన్నబిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ గౌరవ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ స్థానిక నాయకులు కుమార్ రంగారావు నిరంజన్ నాగరాజు మురళి అనిల్ యాకయ్య ఎల్ ఎస్ గిరి తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ మెడికల్ కాలేజ్ పనులను వెంటనే ప్రారంభించాలి: బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ - మార్చి 22:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఈరోజు జరిగిన చర్చలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన కుత్బుల్లాపూర్ మెడికల్ కాలేజీ నిర్మాణ పనులపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కుత్బుల్లాపూర్ లో ప్రభుత్వ మెడికల్ కాలేజీ కోసం 20 ఎకరాల స్థలాన్ని సేకరించడం జరిగిందని, దానికి సంబంధించి హెచ్ఎండిఏ పరిధిలో ఉండగా ఇప్పటికే జీవో కూడా విడుదల చేయడం జరిగిందని, కాబట్టి ప్రభుత్వం వెంటనే కుత్బుల్లాపూర్ మెడికల్ కాలేజీ పనులను చేపట్టాలి

## అక్రమ అరెస్టులే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనా?

### బీఆర్ఎస్వై నియోజకవర్గ అధ్యక్షులు జెర్కోని రాజు అసెంబ్లీ ముట్టడికి పిలుపుతో నేతల ముందస్తు అరెస్టు




**ఇబ్రహీంపట్నం, మార్చి 22 (నవభూమి ప్రతినిధి):** నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడిలో భాగంగా హైదరాబాద్‌కు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనా అని బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు జెర్కోని రాజు ప్రశ్నించారు. విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో కేవలం 7శాతం నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ యువజన, విద్యార్థి విభాగాల అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో ఇబ్రహీంపట్నం పోలీసులు శనివారం ఉదయమే నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్, మడుపు శివసాయిలతో కలిసి మాట్లాడుతూ విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో 15% నిధులు కేటాయించాలని, పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యా విభాగానికి కేవలం రూ. 23,108 కోట్లే కేటాయించడం దారుణమని విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్‌లో ఇది కేవలం 7% మాత్రమే, ఇది విద్యా అభివృద్ధిపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని దుయ్యబట్టారు. ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలుపడానికి తరలి వెళ్తున్న తమను అరెస్ట్ చేయడం తగదన్నారు. అక్రమ అరెస్టులు అప్రజాస్వామికమని, ఇలా అరెస్టు చేయడమేనా ప్రజా పాలన అని ప్రశ్నించారు. ముందస్తు అరెస్టయిన వారిలో బీఆర్ఎస్వీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి రాజకుమార్, చింతపట్ల యుగేందర్ లు ఉన్నారు.

## నిరుపేదలకు రంజాన్ కానుకల పంపిణీ

### గత పదేళ్లుగా సయ్యద్ ఇక్బాల్ అహ్మద్ ఆధ్వర్యంలో వెయ్యి మంది లబ్ధిదారులకు పంపిణీ

**వికారాబాద్ మార్చి 22 నవభూమి ప్రతినిధి-** రంజాన్ మాసంలో ఎవరు నిరుపేదలు ఆకలితో అలమట్టినిచకుండా ఉండడానికి రంజాన్ మాసం పురస్కరించుకొని వికారాబాద్ నియోజకవర్గంలోని నిరుపేద ప్రజలకు 1000 నుండి 1500 మందికి రంజాన్ కానుకలు అందించారు శనివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని శివారెడ్డి పేట వార్డులో ఆయన నిరుపేదలకు ఆహార ధాన్యాలు డ్రై ఫ్రూట్స్ మంచి నూనె ఉప్పు పప్పు చక్కెర వంటి 16 రకాల వస్తువులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా నేనొక్కడినే రంజాన్ పండుగ ప్రశాంతంగా జరుపుకుంటే బావుండదని భావించి తన వంతు సహాయంగా గత పది సంవత్సరాల నుండి ఈ సత్సంగం కొనసాగుతుందన్నారు నిరుపేద ప్రజల దీవెనలు ఆశీర్వాదాలు నన్ను ఇంతటి వాడిని చేశారని వచ్చే సంవత్సరం కూడా నిరుపేదల దీవెనలతో మరీ ఎక్కువ మందికి ఇచ్చే ప్రయత్నం చేస్తానని ఆయన తెలిపారు పేదవాడు రంజాన్ పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని అల్లాను ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో జమీర్ హుస్సేన్ జావేద్ హుస్సేన్ సయ్యద్ అహ్మద్ సయ్యద్ అరహాన్ సయ్యద్ ఇక్బాల్ అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో రంజాన్ ఇట్లు పంపిణి కార్యక్రమం జరిగింది

